

## మహాశివరాత్రి పర్వదిన శుభాకాంక్షలు

పాఠకులకు, ప్రకటనకర్తలకు,
వ్యాపారవాణిజ్యవేత్తలకు, కార్మికులకు, కర్షకులకు,
అధికారులకు, నాయకులకు, విద్యావేత్తలకు,
భక్తులకు మహాశివరాత్రి పర్వదిన శుభాకాంక్షలు..
ప్రతి ఒక్కరికి ఆ మహాశివుడి
అనుగ్రహం కలగాని కోరుతూ..
మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా
బుధవారం కార్యాలయానికి సెలవు..
పున: దర్శనం గురువారం...

ఇట్లు : మేనేజ్మెంట్, వరంగల్ వాయిస్ దినపత్రిక


# వరంగల్ వాయిస్
Evening Daily


సంపుటి : 04 | సంచిక : 141
పేజీలు : 08 | వెల: రూ.5/-

మంగళవారం
ఫిబ్రవరి 25, 2025

www.epaper.warangalvoice.net | www.warangalvoice.net


# శివ శివ శంభో..

## మహా శివరాత్రికి ముస్తాబైన ఆలయాలు









- శివ నామ స్మరణతో హోరెత్తనున్న పట్టణాలు
- భక్తులకోసం ప్రత్యేక ఏర్పాట్లు
- వేయిస్తంభాల గుడి పరిసరాల్లో ట్రాఫిక్ ఆంక్షలు
- ఇండస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సహస్ర లింగార్చన







ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రసిద్ధ శైవక్షేత్రాలు మహాశివరాత్రి శోభను సంతరించుకున్నాయి. రంగు రంగుల విద్యుత్తు దీపాలతో ఆలయాలను అలంకరించారు. పెద్ద మొత్తంలో తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. ఎండనుంచి రక్షణ కల్పించేందుకు వీలుగా చలువ పందిళ్లు వేశారు. భక్తులు క్యూ పద్ధతి పాటించేలా బారీకేడ్లు నిర్మించారు. మంగళవారం నుంచి శనివారం వరకు ఐదు రోజుల పాటు ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీలు, అధికారులు అన్నీ సిద్ధం చేశారు.  హనుమకొండలోని వేయిస్తంభాల రుద్రేశ్వరాలయం, హనుమకొండలోని సిద్ధేశ్వరాలయం, వరంగల్‌లోని స్వయంభూ శంభులింగేశ్వరస్వామి, మెట్టుగుట్ట రామలింగేశ్వరస్వామి, కాశీబుగ్గలోని కాశీవిశ్వేశ్వరాలయం, కోటిలింగాల దేవాలయం, జనగామ జిల్లాలోని పాలకుర్తి సోమేశ్వరస్వామి,  జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి, కోటగుళ్లు, ములుగు జిల్లాలోని రామప్ప, మహబూబాబాద్ జిల్లాలోని కురవి వీరభద్రస్వామి దేవాలయాలు విద్యుత్తు కాంతుల్లో వెలిగిపోతున్నాయి. వీటితోపాటు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని శివాలయాలు మహా శివరాత్రికి ముస్తాబయ్యాయి.

- వరంగల్ వాయిస్ ప్రతినిధి



వివరాలు2లో..




8లో..

## కమ్యూనిస్టులుంటేనే ప్రజలకు రక్షణ

- భూపోరాటాలతోనే పేదలకు భూములు
- సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ
- వరంగల్ లో ఘనంగా శత వార్షికోత్సవం

## కాంగ్రెస్ ను విమర్శించే హక్కు బీజేపీకి లేదు

- ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ధర్మపురి ఎన్నికల ఇంచార్జి బండి సుధాకర్ గౌడ్




8లో..



8లో..

## వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చూడాలి

- వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద
- నీటి సరఫరాపై క్షేత్ర స్థాయి పరిశీలన



# శివ శివ శంభో..

- మహా శివరాత్రికి ముస్తాబైన ఆలయాలు
- శివ నామ స్మరణతో హోరెత్తనున్న పట్టణాలు
- భక్తులకోసం ప్రత్యేక ఏర్పాట్లు
- వేయిస్తంభాల గుడి పరిసరాల్లో ట్రాఫిక్ ఆంక్షలు
- ఇండస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సహస్ర లింగార్చన








**వరంగల్ వాయిస్ ప్రతినిధి :** త్రిమూర్తులలో మొదటి వాడు బ్రహ్మ సృష్టికర్త.. రెండో వాడు విష్ణువు సంరక్షకుడు.. మూడోవాడు శివుడు. పరమశివుడు లింగాకారంలో పుట్టినరోజు మహా శివరాత్రి కావడంతో శివుడికి ఇష్టమైన ఆ రోజున శివపూజ జరపడం మంచిదని శైవం చెబుతోంది. అందుకే అభిషేకాలు, బిల్వార్చనలను శివరాత్రినాడు విధిగా చేస్తుంటారు. శివరాత్రి నాడు పగలంతా ఉపవాసం, రాత్రిపూట లింగార్చన, జాగరణం చేస్తారు. లింగార్చన తరువాత పార్వతీ, పరమేశ్వరుల కల్యాణం చేయడం కూడా ఆచారంగా వస్తోంది. తెలిసైనా, తెలియకైనా కొన్ని నీళ్ళు శివలింగం మీద పోసి మారేడు దళాలను అక్కడ పెడితే భోళాశంకరుడు అనుగ్రహించి కోరిన కోర్కెలు నెరవేరుస్తాడని భక్తుల నమ్మకం.

### అయిదు రకాలు..

శివరాత్రులు అయిదు రకాలు. అవి.. నిత్య శివరాత్రి, పక్ష శివరాత్రి, మాస శివరాత్రి, మహాశివరాత్రి, యోగశివరాత్రి. నిత్యశివరాత్రి అంటే ప్రతిరోజూ రాత్రిపూట చేసే శివారాధన. పక్ష శివరాత్రి అంటే ప్రతి పదిహేను రోజులకొకసారి శివార్చన కోసం నిర్దేశించిన రాత్రి చేసే పూజా. మాసశివరాత్రి అంటే ప్రతి మాసంలోనూ శివపూజకు ఉద్దేశించిన రాత్రి. మిగతా శివరాత్రులు ఏవి కుదిరినా కుదరకపోయినా ఏడాదికొకసారి వచ్చే మహాశివరాత్రినాడు శివపూజ చేయడం పుణ్యప్రదం. మహాశివరాత్రి  మాఘమాసం కృష్ణపక్షంలో అర్థరాత్రి ఉండే చతుర్దశి తిథినాడు వస్తుంది. చతుర్దశి  ఈతిథి శివుడికి ఎంతో ప్రీతికరమైంది. అందులోనూ కృష్ణచతుర్దశి అంటే అమావాస్యకు ముందు వచ్చే చతుర్దశి తిథి మరీ ప్రీతికరమైంది. ఆ కారణంగానే ప్రతి మాసంలోనూ వచ్చే కృష్ణచతుర్దశి తిథులు మాసశివరాత్రులుగా ఉంటాయి. సంవత్సరంలోని పన్నెండు శివరాత్రులలో మాఘమాసంలో వచ్చే శివరాత్రి శివుడికి బాగా ఇష్టమైంది కాబట్టి దాన్ని మహాశివరాత్రి అని అంటారు.

### నాలుగు రకాల అభిషేకాలు..

శివరాత్రినాటి లింగోద్భవ సమయంలో చేసే అభిషేకాలలో కూడా కొన్ని నియమాలున్నాయి. రాత్రి జాగరణం చేస్తూ నాలుగు జాములలోనూ నాలుగు సార్లు నాలుగు రకాలుగా అభిషేకాలు చేస్తుంటారు. మొదటి జాములో పాలతో అభిషేకించి, పద్మాలతో పూజచేసి పెసర పప్పు, బియ్యం కలిపి పులగం వండి శివుడికి నైవేద్యం పెడతారు. రుగ్వేద మంత్ర పఠనం జరుపుతారు. రెండో జాములో పెరుగుతో అభిషేకం, తులసీ దళార్చనచేసి, పాయసం నైవేద్యంపెట్టి యజుర్వేద మంత్రాలను చదువుతారు. మూడోజాములో నేతితో అభిషేకించి, మారేడు దళాలతో అర్చించి, నువ్వుల పొడి కలిపిన తిను బండారాలను నివేదిస్తారు. సామవేద మంత్రపఠన చేస్తారు. నాలుగో జాములో తేనెతో అభిషేకంచేసి నల్ల కలువలతో పూజించి అన్నం నివేదిస్తారు. అధర్వణ వేద మంత్రాలను పఠిస్తారు.

### శివదర్శనం చేసుకున్నా పుణ్యమే..

అభిషేకాలు చేసే శక్తిలేనివారు అభిషేకం చేసేటప్పుడు శివదర్శనం చేసుకున్నా పుణ్యమే నంటారు. నాలుగో జాము ముగిశాక ఉదయంపూట శివుడిని ఊరేగిస్తారు. ఇలా ఊరేగించడం వెనుక ఓ సామాజిక అంతరార్థం ఉంది. అందుకే భక్తులు శివరాత్రి రోజు అభిషేకం చేసి జాగారం చేయడం ఆనవాయితీగా వస్తోంది. శివుడు మిగతా దేవతలతో పోలిస్తే సులువగా అనుగ్రహం ఇస్తాడని నమ్మిక. శివనామంతో సర్వపాపాలు హరించుకుని పోతాయని అంటారు. అందుకే మనదేశంలో అనేక శైవాలయాలు ప్రత్యేకతను సంతరించుకున్నాయి. శివుడు లయకారకుడు. శివారాధకులకు మహాశిరాత్రి పర్వదినం. ఉపవాసం ఈ పండగ ప్రత్యేకత. శివుడు భోళా శంకరుడు కావడంతో  అడగకుండానే వరాలిచ్చే దేవుడిగా ప్రతీతి. శివరాత్రి రోజు ఉపవాసంతో... రాత్రి అభిషేకించి జాగారం చేస్తే ముక్తి లభిస్తుందని భక్తుల నమ్మకం. అందుకే శివరాత్రి జాగారాలకు ప్రాధాన్యం ఉంది.

### లింగోద్భవ కాలం..

ఈశాన సంహిత ప్రకారం శివుడు అర్థరాత్రి సమయంలో తేజోలింగంగా ఆవిర్భవించాడు. అదే లింగోద్భవ కాలం. కాశితో పాటు జ్యోతిర్లింగ క్షేత్రాల్లో ప్రత్యేక పూజలు జరుపుతారు. వినాయక చవితి, శ్రీరామ నవమి లాంటి పండుగలలో దేవుళ్లను పగటిపూట పూజిస్తారు. శివరాత్రినాడు శివుడిని రాత్రిపూట మాత్రమే పూజించడం, మిగిలిన పండుగలలా పంచభక్ష్య పరమాన్నాలతో కాక ఉపవాస దీక్షతో శివరాత్రి పండుగను జరుపుకోవడం ఓ విశేషం. యోగి అయినవాడు తన యోగబలం చేత యోగనిద్రలోకి వెళ్లే రాత్రిని యోగ శివరాత్రి అని అంటారు. సాధారణంగా రాత్రిపూట దేవీపూజను, పగటిపూట దేవపూజను చేయడం ఒక ఆచారంగా ఉంటుంది. కానీ శివరాత్రి విషయంలో మాత్రం ఇది భిన్నంగా కనిపిస్తుంది. శివరాత్రి రోజున రాత్రిపూటే శివపూజ జరుగుతుంది.  ఇలా శివ ఆరాధన రాత్రిపూట జరగడానికి ఓ కారణం కూడా ఉంది. పూర్వం ఓసారి ప్రళయం వచ్చినప్పుడు అంతా కటికచీకటిగా మారిపోయింది. ఆ సమయంలో లోక కల్యాణం కోసం పార్వతీదేవి శివుడిని గురించి తపస్సు చేసింది. ఆనాటి పార్వతి తపస్సు మెచ్చిన శివుడు ఆ చీకటిని పోగొట్టి మళ్లీ మామూలుగా రాత్రి, పగలు ఏర్పడేలా చేశాడు. దాంతో జీవులన్నీ మళ్లీ ఆనందించాయి. తాను చేసినట్లుగా అంత రాత్రివేళ శివుడిని గురించి పూజలు చేసినవారికి సర్వసుఖాలు కలిగేలా అనుగ్రహించమని పార్వతీదేవి శివుడిని ప్రార్థించింది. శివుడు అందుకు అంగీకరించాడు. పార్వతి చేసిన శివపూజకు గుర్తుగా ఆనాటి నుంచి మహాశివరాత్రి పూజా పర్వదినం ఏర్పడింది.

### వేయిస్తంభాల గుడిలో..

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హనుమకొండలోని వేయిస్తంభాల గుడిలో శివరాత్రి వేళ పాంచాహ్నిక దీక్షతో ఉత్సవాలు కోలాహలంగా జరుగుతాయి. రుద్రేశ్వరి, రుద్రేశ్వరులకు మంగళస్నానాలు చేయించి వధూవరులుగా చక్కగా అలంకరిస్తారు. బుధవారం ఉదయం మూడింటికే స్వామికి సుప్రభాత సేవ, మంగళవాయిద్య సేవ, మహాగణపతికి నవరసాభిషేకం నిర్వహించిన తర్వాత రుద్రేశ్వరుడికి మహన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకం, సామూహిక రుద్రాభిషేకం చేస్తారు. సాయంత్రం ఆరింటికి శివపార్వతుల కల్యాణం వైభవోపేతంగా నిర్వహిస్తారు. రాత్రి 12 గంటలకు లింగోద్భవ కాలంలో విశేషంగా మహా రుద్రాభిషేకం ఉంటుంది. శివరాత్రి మర్నాడు స్వామికి నాకబలి, సదస్యం కార్యక్రమాలు ఉంటాయి. పూర్ణాహుతితో ఉత్సవాలు ముగుస్తాయి. ఉత్సవాల వేళ చుట్టూ మిరుమిట్లు గొలిపే విద్యుత్తు దీపాల అలంకరణ, పుష్పాలంకరణతో ఆలయం భక్తులను విశేషంగా ఆకట్టుకుంటుంది.

### ముస్తాబైన రామప్ప దేవాలయం..

వరంగల్ వాయిస్, వెంకటాపూర్ : యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప  దేవాలయాన్ని మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా అందంగా అలంకరించారు. రంగు రంగుల విద్యుత్ దీపాలను అమర్చారు. ఆలయంలోని రామలింగేశ్వర స్వామి దర్శనం నిమిత్తం భక్తులకు క్యూలైన్లను ఏర్పాటు చేశారు. జాగారం చేసే భక్తుల కోసం రామప్ప పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక ఎల్ఈడీ స్క్రీన్లను ఏర్పాటు చేశారు. భక్తులకోసం వివిధ సంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. రామప్పకి వచ్చే భక్తుల కోసం వాహన పార్కింగ్, మరుగుదొడ్ల ఏర్పాటుతోపాటు స్వచ్ఛమైన తాగు నీటిని అందించేందుకు చర్యలు చేపట్టారు. మహా శివరాత్రి సందర్భంగా రామప్పకు వచ్చే భక్తులకోసం వివిధ ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులను నడిపేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. పోలీసుల బందోబస్త్ ఏర్పాట్లను ములుగు జిల్లా ఎస్పీ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. బుధవారం నుంచి రామప్ప దేవాలయం ప్రాంగణం శివ నామ స్మరణతో మారుమోగనుంది.



### కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయంలో..

వరంగల్ స్టేషన్ రోడ్ లోని కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయంలో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని చేపట్టిన ఏర్పాట్లను దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ చైర్మన్, కమిటీ డైరెక్టర్స్ సమీక్షించారు. అనంతరం దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ కేఎస్. సంధ్యారాణి, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ రామాల సునీత, ఈఓ పి.కిషన్ రావు, ఆలయ ప్రధాన అర్చకులు ఎల్.శివకుమార్, ఆలయ ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ ఆకారపు హరీష్ కుమార్, టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్, మాజీ కార్పొరేటర్ జారతి రమేష్, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కురిమిళ్ళ సంపత్, డైరెక్టర్లు గుల్లపల్లి హరికృష్ణ, మిట్టపల్లి సంజయ్, కొండమీది సదానందం, పొలుస శివకుమార్, గుండ్ల శశికాంత్, మాదారపు వనజ, పోలేపాక సన్నీ తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహాశివరాత్రి సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు.




### ఇండస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో..

మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఇండస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో  హనుమకొండలోని హయగ్రీవాచారి గ్రౌండ్స్ లో బుధవారం నిర్వహించనున్న మహా శివరాత్రి ఆధ్యాత్మిక సాంస్కృతిక సమ్మేళనం సభా ప్రాంగణాన్ని విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు, ఇండస్ ఫౌండేషన్ కార్యదర్శి జైపాల్ రెడ్డి, ఎలగందుల రాజు, కార్పొరేటర్ రవి నాయక్ లతో కలిసి ఏనుగుల రాకేష్ రెడ్డి పరిశీలించారు. సభా ప్రాంగణం పరిశీలన అనంతరం పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించిన రాకేష్ రెడ్డి రేపటి కార్యక్రమాలను వెల్లడించారు.   ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు హాజరుకానున్నట్లు ప్రకటించారు. చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకులు రంగరాజన్, ఇస్కాన్ స్వామి జీ ప్రణవానంద దాస్, జొన్నవిత్తుల రామలింగేశ్వరరావుచే ప్రవచనాలు ఏర్పాటు చేసినట్లు ప్రకటించారు.

# క్షేత్రస్థాయిలో ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించాలి

## ➲ కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, కలెక్టరేట్లోని జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ శాఖలలో జరుగుతున్న కార్యకలాపాలను సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించాలని, ఉద్యోగులు క్రమం తప్పకుండా సమయపాలన పాటించాలని సూచించారు. ఉద్యోగుల హాజరు పట్టికను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. వివిధ సమస్యలపై ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తమ తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలన్నారు. అనంతరం కేజీవీబీ పాఠశాల, జిల్లా ప్రభుత్వ ప్రధాన హాస్పటల్ ను తనిఖీ చేశారు. వసతి గృహంలోని కిచెన్, క్లాస్ రూమ్, పరిసరాలను పరిశీలించారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డైట్ మెనూ ప్రకారం పక్కాగా ఉండాలని సూచించారు. షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలని, ప్రతి సబ్జెక్టులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచేందుకు విద్యార్థులకు మంచి విద్య బోధనలు అందించాలని, క్లాస్ రూమ్ లో పిల్లలతో స్వయంగా మాట్లాడుతూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం వచ్చిన వారికి అత్యుత్తమమైన



వైద్య సేవలు అందించాలని, హాస్పిటల్లోని డయాలసిస్, దీర్ఘకాలిక, ఎన్సీడీ, తదితర వైద్య సౌకర్యాలు వేగంగా కల్పించాలని, సాధారణ ప్రసవాలు ప్రోత్సహించాలన్నారు. ఓపీ రిజిస్టర్, వైద్య పరికరాలను పరిశీలించారు. ప్రభుత్వం క్షేత్రస్థాయిలో ప్రవేశపెట్టిన పథకాలలో ముఖ్యమైనవి వైద్యం, ఆరోగ్యం అని ఆ సేవలలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారి, ప్రభుత్వ ఆసుపత్రి ఇంచార్జి సూపరిండెంట్, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్, డాక్టర్ లకావత్ వెంకట్, రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జగదీశ్వర్, సంబంధిత సిబ్బంది ఉన్నారు.

# ఆదివాసి ఎరుకలను ఎస్టీ- ఏ గ్రూపులో చేర్చాలి

## ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** రాజ్యాంగ ఫలాలు లంబాడ, కోయ, గోండు తెగలకు మాత్రమే అం దు తు న్నా య ని తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు పేర్కొన్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారిన ఎంతమంది ముఖ్యమంత్రులు మారిన లంబాడ, కోయ, గోండు తెగలకు మాత్రమే అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. ఇప్పటి వరకు విద్య, ఉద్యోగ, ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఈ మూడు తెగలు మాత్రమే అభివృద్ధి చెందుతున్నాయని గుర్తు చేశారు. రాష్ట్రంలో అత్యధిక వెనుకబాటు తనానికి గురవుతున్న ఆదివాసి ఎరుకల తెగను గుర్తించి ఎస్టీ జనాభా ప్రతిపాదిక మీద కాకుండా విద్యాపరంగా, ఉద్యోగ పరంగా, ఆర్థికంగా , సామాజికంగా, రాజకీయంగా వెనుకబడిన ఆదివాసి ఎరుకల తెగను ఎస్టీ–ఏ గ్రూపులో చేర్చి అన్ని విధాలు ఆదుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఎస్టీలో ఏబీసీడీ వర్గీకరణ ప్రభుత్వం చేపడితే అంటరానితనానికి గురవుతూ గ్రామాలకు దూరంగా ఉన్న ఆదివాసి ఎరుకల జాతిని గుర్తించి ఎస్టీ–ఏ గ్రూపులో చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వానికి లోకిని రాజు డిమాండ్ చేశారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



**వరంగల్ వాయిస్, శాయంపేట :** మండలంలోని నేరేడుపల్లి గ్రామంలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000–2001 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఆరు నుంచి పదవ తరగతి వరకు చదువుకున్న విద్యార్థులు 25 సంవత్సరాల తర్వాత ఒకచోట కలుసుకొని ఒకరికొకరు యోగక్షేమాలు తెలుసుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. చదివిన బడి, నాడు గురువులను నేర్పిన విద్య, క్రమశిక్షణ, చదువుతో మంగళవారం వివిధ స్థాయిలో ఉన్నామని తెలిపారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. పాఠశాలలో వారికి ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వినుకొండ సీతారామన్న, బెజ్జంకి పూర్ణ చారి, పి.ప్రదీప్ కుమార్, ఆర్.జయపాల్ రెడ్డి, వై. జీవన్ కుమార్, కె.రాజేష్, పి.సతీష్, ఈ.కిషోర్, ఆర్.శ్రీధర్, ఎం.మజినీత్, టి.విద్యాసాగర్, ఎస్కే.అంజాద్, ఆర్.రాజు, ఎం.ప్రభాకర్, పి.స్వాతి, డి.సంధ్యా రాణి, బి.జ్యోతి, ఎం.కవిత, ఏ.ప్రణీత, ఎం.సుమత, తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి

## ■ జిల్లా రెవెన్యూ అధికారి వైవీ గణేష్
## ■ సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా

**వరంగల్ వాయిస్, హనుమకొండ:** జిల్లాలో గంజాయి, ఇతర మత్తు పదార్థాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా రెవెన్యూ అధికారి వై.వీ.గణేష్, సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో గంజాయి, ఇతర మత్తు పదార్థాల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఫిబ్రవరి నెలలో నమోదైన 9 గంజాయి కేసులతో పాటు గంజాయి ఇతర మత్తు పదార్థాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై వివిధ శాఖల అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి వైవీ గణేష్, డీసీపీ షేక్ సలీమా మాట్లాడుతూ గంజాయి, ఇతర మత్తు పదార్థాలు విక్రయించే వారిపై, వినియోగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. సినిమా హాళ్ల లో కూడా మత్తు పదార్థాల నియంత్రణకు స్లైడ్స్ వేసే విధంగా జిల్లా కలెక్టర్ దృష్టికి



తీసుకువెళ్లి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల నియంత్రణలో భాగంగా ఎప్పటికప్పుడు అవగాహన కార్యక్రమాల నిర్వహించాలన్నారు. క్రీడా, ఇతర రంగాలలోని సెలబ్రిటీలతో గంజాయి, ఇతరమత్తు పదార్థాల వలన కలిగే అనర్థాలపై విస్తృత ప్రచారాన్ని చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, పరకాల ఆర్డీవో డాక్టర్ నారాయణ, హనుమకొండ, కాజీపేట ఏసీపీలు దేవేందర్ రెడ్డి, తిరుమల్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఇతర సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రేపు నైనగుల్లలో శివపార్వతుల కళ్యాణం



**వరంగల్ వాయిస్, మల్హర్ :** మండలంలోని కొయ్యూరు మానేరు నది సమీపంలోని నైనగుల్లలో మహా శివరాత్రి సందర్భంగా బుధవారం శివ పార్వతుల కళ్యాణం నిర్వహించనున్నట్లు నైనగుల్ల ఆలయ కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉత్సవానికి కళ్యాణ దాతలుగా మాజీ జడ్పీటీసీ అయిత కోమల రాజి రెడ్డి దంపతులు, పుస్తే మట్టెలు, అన్నదాన దాతలుగా కొండపర్తి మణెమ్మ వైకుంఠం దంపతులు వ్యవహరిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు హాజరు కానున్నారని తెలిపారు. కాబట్టి, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై శివరాత్రి ఉత్సవాలను విజయ వంతం చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు.

# ఊరెళ్లే ముందు జాగ్రత్తలు తీసుకోండి

## మట్టెవాడ సీఐ టి.గోపి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఊరెళ్లేవారు తగు జాగ్రత్తలు తీసుకోవాలని మట్టె వాడ ఇన్ స్పెక్టర్ టి. గోపి తెలిపారు. ఈ సందర్భంగా మట్టె వాడ ఇన్స్పెక్టర్ టి. గోపి మాట్లాడుతూ ఇంట్లో విలువైన వస్తువులు, నగదును జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని సూచించారు. ఊరెళ్లే ముందు స్థానికులకు,పోలీస్ స్టేషన్ లో సమాచారం ఇవ్వాలన్నారు.మట్టె వాడ పోలీస్ స్టేషన్ పరిధిలోని గుర్తు తెలియని వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపిస్తే డయల్ 100కు సమాచారం అందించాలని ఇన్ స్పెక్టర్ గోపి సూచించారు.

# రైతులపై ఎర్రబెల్లివి సవతి తల్లి ప్రేమ



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ లో రైతులపై మాట్లాడిన మాటలు సవతి తల్లి ప్రేమను కనబరుస్తున్నాయని టీపీసీసీ గీత సెల్ సెక్రటరీ రావుల వెంకట రమేష్ గౌడ్ విమర్శించారు. ఈ సందర్భంగా మంగళవారం రమేష్ మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా రైతులు రైతు రుణమాఫీ , సన్న వడ్ల కు 500 రూపాయల బోనస్ తో కాంగ్రెస్ ప్రభుత్వానికి సీఎం రేవంత్ రెడ్డికి అండగా నిలిచారని దాన్ని జీర్ణించుకోలేక దయాకర్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని రైతుల పక్షపాతి గా సీఎం రేవంత్ రెడ్డి విప్లవాత్మక మార్పులు చేస్తూ రైతుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. పదేళ్లలో రైతుల గురించి ఏనాడు పట్టించుకోని ఎర్రబెల్లి దయాకర్ రావుకు ఇప్పుడు రైతులు గుర్తుకు వచ్చారా అని ప్రశ్నించారు. రైతుల గురించి మాట్లాడే నైతిక అర్హత బీఆర్ఎస్ పార్టీకి లేదన్నారు. ఇకనైనా దయాకర్ రావు కాంగ్రెస్ ప్రభుత్వం పై తప్పుడు ఆరోపణలు మానుకోవాలని వెంకట రమేష్ గౌడ్ హితువు పలికారు.

# సయ్యద్ వలీ ఉల్లా ఖాద్రీకి సన్మానం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** నగరంలోని అబ్బాస్ ఫంక్షన్ హాల్ లో జరిగిన సీపీఐ 100 ఏళ్ల వేడుకల సందర్భంగా వరంగల్ జిల్లాకు చెందిన సీనియర్ విద్యార్థి నాయకుడు, మాజీ జాతీయ అధ్యక్షుడు ఏఐఎస్ఎఫ్, ప్రస్తుతం ఏఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కామ్రేడ్ డాక్టర్ సయ్యద్ వలీ ఉల్లా ఖాద్రీ సేవలను గుర్తించి ఆయన్ని సీపీఐ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ డా.కె.నారాయణ అభినందించారు. అలాగే, సీపీఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావుతో కలిసి ఘనంగా సన్మానం చేసి జ్ఞాపికను అందజేశారు.

## జోరుగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

### పాల్గొన్న రేవూరి ప్రకాష్ రెడ్డి



**వరంగల్ వాయిస్, కమలాపూర్ :** ఇల్లంతకుంట, కమలాపూర్, జమ్మికుంట మండలాల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జి పరకాల ఎమ్మెల్యే శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వోడితల ప్రణవ్ పర్యటించారు. ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్,, మెదక్ జిల్లాల కాంగ్రెస్ పార్టీ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీ ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి ఉట్కూరి గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వోడితల ప్రణవ్ తో కలిసి, గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మంగళవారం కమలాపూర్ మండలం గూడూరు, కమలాపూర్, ఉప్పల్ గ్రామాలలో ఇల్లందకుంట మండలం మర్రిపల్లిగూడెం, మల్యాల, లక్ష్మాజీపేట, కనగర్తి గ్రామాలలో జమ్మికుంట మండలం మడిపల్లి జమ్మికుంటలలో విస్తృతంగా పర్యటించారు. ఆయా గ్రామాలలో 50 ఓట్ల బాధ్యులతో సమావేశమై గ్రాడ్యుయేట్ ఓటర్లతో మమేకమైన తీరు లోకల్ నాన్ లో, పార్టీల వారీగా బలబలాలు అడిగి తెలుసుకున్నారు. ప్రచార నిర్వహిస్తున్న తీరును కాంగ్రెస్ పార్టీ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి ఉట్కూరి గెలుపు కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలపై వారు పలు సూచనలు చేసి దిశా నిర్దేశం చేశారు.

## శివపార్వతుల కళ్యాణానికి అందరూ కలిసి రావాలి



**వరంగల్ వాయిస్, గణపురం :** శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళలో శివుడు మరియు మాతా పార్వతి ఆశీస్సులతో శివ కళ్యాణ మహోత్సవం వైభవంగా జరగనుంది. మహోత్సవాల్లో భాగంగా ఫిబ్రవరి 26, 27, 28 తేదీల్లో శివ కళ్యాణ మహోత్సవం, మహా అన్నదానం, స్వామి వారి ఊరేగింపు కార్యక్రమం జరగనుంది. ఈ దివ్య కార్యక్రమంలో పాల్గొని పరమశివుని అనుగ్రహం పొందవలసిందిగా మిమ్మల్ని సాదరంగా ఆహ్వానిస్తున్నామన్నారు.

## ఫొటోగ్రాఫర్ శ్రీకాంత్‌కు ఘన నివాళి



**వరంగల్ వాయిస్, నడికూడ :** ఉమ్మడి వరంగల్ జిల్లా నడి కూడ మండలం నార్లపూర్ కు చెందిన శాశ్వత సభ్యుడు ఎస్.శ్రీకాంత్ (35) హార్ట్ హాట్టాక్ తో మృతి చెందారు. ఈ సభ్యుడు రాష్ట్ర సంఘం కుటుంబ భరోసా స్కీమ్ లో ఉన్నారు. వారి ఆకస్మిక మృతికి జిల్లా సంఘం తరుపున ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపిన జిల్లా సంఘము సభ్యులు రవీందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కొడపాక భాస్కర్, జిల్లా ఆర్గనైజర్, పరకాల అవుట్ డోర్ అధ్యక్షులు కనుకుంట్ల కృష్ణ, కార్యదర్శి రాజు, బొమ్మ శీను, పట్టాభి రామయ్య, పిట్ట తిరుపతి, అశోక్, కొండ సతీష్, అఖిల్, రాంబాబు, బాపిరెడ్డి, రాజు, పాషా, దొమ్మటి శీను, శివ కార్తీక్, వంశీ, రమేష్, మూర్తి, కుమార్, వినయ్, రవి, సుమన్, చిరంజీవి, గోపి, వంశీ, దేవేందర్ తదితరులు నివాళి అర్పించారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులను గెలిపించండి

- బీఆర్ఎస్ బీసీ ఎమ్మెల్సీలకు మద్దతు తెలపాలి
- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రవికృష్ణ గౌడ్



**వరంగల్ వాయిస్, హనమకొండ :** తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని టీచర్లకు, పట్టభద్రులకు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర బైరి రవి కృష్ణ గౌడ్ పిలుపునిచ్చారు. హన్మకొండ ఫాతిమా నగర్ లోని వైష్ణవి గ్రాండ్ హోటల్ లో మంగళవారం బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సమావేశంలో బైరి రవికృష్ణ గౌడ్ మాట్లాడుతూ స్వతంత్రం వచ్చినప్పటి నుంచి అగ్ర వర్ణాలు బీసీల హక్కులను దోచుకుంటున్నారని మండిపడ్డారు. బీసీల గురించి పోరాడుతున్నానని చెప్తున్నా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, బీఆర్ఎస్ పార్టీ పోటీలో ఉన్న బీసీ ఎమ్మెల్సీలకు మద్దతు తెలిపాలని డిమాండ్ చేశారు. బీసీల ఆత్మగౌరానికి, అగ్రవర్ణ అహంకారానికి జరుగుతున్న ఎన్నికల్లో బీసీ ఉపాధ్యాయులు, పట్టభద్రులు అగ్రవర్ణాలు ఇచ్చేటువంటి చిన్న చిన్న తైలాలకు లొంగిపోకుండా బీసీ అభ్యర్థులకు ఓటు వేసి శాసనమండలికి పంపించాలని పిలుపునిచ్చారు. బీసీ వాదాన్ని, గళాన్ని, శాసనమండలిలో వినిపించాలంటే బీసీ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన బాధ్యత బీసీ ఉపాధ్యాయులు, పట్టభద్రులపైన ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దాడి మల్లయ్య యాదవ్, బచ్చు ఆనందం, బీసీ మహిళా సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మజాదేవి, బీసీ మహిళ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు తమ్మల శోభారాణి, బీసీ మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు మాడిశెట్టి అరుంధతి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు బోనగాని యాదగిరి గౌడ్, భీమగాని యాదగిరి, జనగాం శ్రీనివాస్, కాసగాని అశోక్, అరేగంటి నాగరాజు, కురిమిళ్ల శ్రీనివాస్, పంజాల శ్రీనివాస్, మేర్గు శంకర్, హేమ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి



- జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

**వరంగల్ వాయిస్, ములుగు :** ఈ నెల 27న జరిగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కోసం జిల్లాలో అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ కొనసాగేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామన్నారు. ఉపాధ్యాయ నియోజకవర్గ ఓటర్లు 628 మంది ఉన్నారని వివరించారు. 09 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా పోలింగ్ కేంద్రాలను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఒక పీఓ, ఒక ఏపీఓ, ఇద్దరు ఓపీఓల చొప్పున నలుగురు అధికారులతో కూడిన బృందం పోలింగ్ ప్రక్రియను జరిపిస్తుందని తెలిపారు. 09 పోలింగ్ కేంద్రాలకు సరిపడా పోలింగ్ సిబ్బందిని నియమించడంతో పాటు మరో 20 శాతం అదనపు సిబ్బందిని కూడా రిజర్వ్ లో ఉంచామని, వీరికి పోలింగ్ ప్రక్రియ నిర్వహణపై మాస్టర్ ట్రైనర్లచే రెండు దఫాలుగా శిక్షణ అందించడం జరిగిందన్నారు. పోలింగ్ ప్రక్రియను సూక్ష్మ పరిశీలకులు నిశితంగా పరిశీలన జరిపేలా వారికి కూడా శిక్షణ అందించామన్నారు. పోలింగ్ సిబ్బంది బ్యాలెట్ బాక్సులు, ఇతర ఓటింగ్ సామాగ్రితో వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు 26 సాయంత్రం లోపే చేరుకొని పోలింగ్ కోసం తగిన ఏర్పాట్లు చేసుకుంటారని తెలిపారు. ఈ మేరకు కలెక్టరేట్ ఆవరణలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ సిబ్బంది అక్కడి నుండి బ్యాలెట్ బాక్సులు, సామాగ్రిని తీసుకుని సకాలంలో పోలింగ్ కేంద్రాలకు చేరుకునేలా రవాణా సౌకర్యం, ఇతర అన్ని ఏర్పాట్లు చేశామని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ ముగిసిన మీదట బ్యాలెట్ బాక్సులను కట్టుదిట్టమైన భద్రత నడుమ నల్గొండ లోని రిసెప్షన్ సెంటర్ కు చేర్చడం జరుగుతుందన్నారు. 27న ఉదయం 8.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగుతుందని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు కలిగి ఉన్న ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా, స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.

# వంగర కైలాస కళ్యాణి క్షేత్రంలో శివరాత్రి వేడుకలు

**వరంగల్ వాయిస్, భీమదేవరపల్లి :** స్వర్గీయ మాజీ ప్రధాని పీవీ స్వస్థలం హనుమకొండ జిల్లా వంగర గ్రామంలో బుధవారం కైలాస కళ్యాణి క్షేత్రంలో జరిగే శివరాత్రి వేడుకలను విజయవంతం చేయాలని అలయ శాశ్వత చైర్మన్, స్వర్గీయ మాజీ ప్రధాని పీవీ సోదరులు పీవీ. మనోహర్ రావు విజ్ఞప్తి చేశారు. బుధవారం ఉదయం నుంచి అర్ధరాత్రి లింగోద్భవ సమయం వరకు అర్చన, అభిషేకాలు, అర్ధరాత్రి లింగోద్భవ సమయంలో మహన్యాస పూర్వక రుద్రభిషిక కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగుతాయని తెలిపారు. సుమారు 900 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ ఆలయ ప్రాశస్త్యం వివరిస్తూ గ్రామ చెరువు మధ్యలో ఒక ద్వీపంపై వెలసిన ఈ దేవాలయం నాడు ప్రధానిగా పీవీ పనిచేసిన సమయంలో ఇంటికి కాపలాగా ఉన్న సీఆర్పీఎఫ్ బెటాలియన్ లోని ఒక కానిస్టేబులుకు శివుడు కలలో సాక్షాత్కరించి తాను మట్టి దిబ్బపై శిథిలమై ఉన్న దేవాలయంలో వెలిశానని, ఆ దేవాలయం నుంచి బయటికి తీయాలని కోరినట్లు తెలిపారు. కలలో వచ్చిన అంశాన్ని కమాండెంట్ కు, ఇతర సిబ్బందికి తెలపగా మరుసటి రోజు గ్రామస్థుల సహకారంతో శిథిల దేవలాయంపై పడిఉన్న రాళ్లను తొలగించగా ప్రాణ వట్టం, నష్టపోయిన స్థితిలో ఉండి రెండున్నర అడుగుల శివలింగం బయటపడింది. ఈ విషయాన్ని గ్రామస్తుల తనకు వివరించగా వెంటనే తాను నాటి ప్రధాని స్వర్గీయ పీవీకి తెలుపగా దేవాలయ పునఃనిర్మాణం కోసం అప్పటి ముఖ్యమంత్రి కె.విజయభాస్కరరెడ్డిని ఆదేశించగా ఆయన దేవాలయ శాఖ ఆగమ శాస్త్ర పండితులు సత్యనారాయణ సిద్ధాంతితో కూడిన బృందాన్ని వంగరకు పంపి దేవాలయ చరిత్రపై అధ్యయనం చేశారన్నారు. ఆ స్థానంలో నూతన



దేవాలయం నిర్మించి పునఃప్రతిష్ఠా కార్యక్రమాలు చేయాలని సూచించారు. దీనివల్ల వంగర గ్రామానికి మరో వందేళ్ల చరిత్ర సాకారమవుతుందని పేర్కొన్నారు.సీజీఓఫ్ నిధులతో చేపట్టిన ఈ ఆలయం ఆటుపోట్లు ఎదర్కొని పూర్తయిన ఈ ఆలయం కైలాస కల్యాణి ఆలయంగా (హరిహర గాయత్రి)ప్రతిష్టా మహోత్సవాలు వైభవంగా 2004లో పూర్తి చేసుకుంది. విశాలమైన గర్భగుడి, కళ్యాణి అమ్మవారితో పాటు అనేక ఉపదేవతలు ప్రజలకు దర్శనమిస్తారు. ఉమ్మడి రాష్ట్రంలో దేవాదాయశాఖ మంత్రిగా పని చేసిన పొన్నాల లక్ష్మయ్య ప్రత్యేక చొరవతో నిధులు విడుదల చేయడంతో మరింత అభివృద్ధి చెందింది. కైలాస కల్యాణి దేవాలయ అభివృద్ధికి ప్రజలు మరింతగా సహకారం అందించాలని, మీరు అందించే సహాయాన్ని దేవాలయ అకౌంట్ (తెలంగాణ గ్రామీణ బాంకు వంగర) అకౌంట్ నెం.7112025554 IFSC code TGRB000012 జమ చేసి భగవత్ ఆశీస్సులు పొందాలని మనోహర్ రావు కోరారు.

# క్రీడాకారులను ప్రోత్సహించడంలో ముందుంటా

- దీప్తిని సత్కరించుకునే బాధ్యత మాకుంది
- వాయిదాలో రాజకీయ కోణం లేదు
- వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** పారా ఒలింపిక్స్‌లో భారత్ తరపున కాంస్య పతకం సాధించిన తెలంగాణ యువ అథ్లెట్, అర్జున అవార్డు గ్రహీత దీప్తి జీవాంజిని ప్రముఖులు కల్లెడ మోహన్ రావు ప్రశంసిస్తూ నేడు కార్యక్రమం నిర్వహించే సమయంలో నేను గ్రాడ్యుయేట్ ఎన్నికల ప్రచార దృష్ట్యా పార్టీ ఆదేశానుసారం గత కొన్ని రోజులుగా బాల్కొండ నియోజకవర్గంలో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్న క్రమంలో దీప్తి జీవంజీ సన్మాన కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి సీతక్క కూడా హాజరు కావాల్సిన సమయంలో అందరం కలసి మరో రోజు కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించామని వర్ధన్నపేట నియోజకవర్గ శాసన సభ్యుడు కేఆర్ నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ పార్టీ ఆదేశాల మేరకు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ఉన్నానని, దీప్తి జీవంజీ సన్మాన కార్యక్రమం మరోరోజు నిర్వహించునదామని తెలియజేసిన క్రమంలో కొందరు నాయకులు దీన్ని రాజకీయంగా వాడుకుని దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.



ఒక పేదింటి బిడ్డ అథ్లెటిక్ లో దేశానికి గర్వకారణంగా నిలిచిన దీప్తి జీవాంజీని తొలుత విషయం తెలుసుకున్న వెంటనే ఎంతో సంతోషించి మోహన్ రావుకు ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలియజేశానన్నారు. దీప్తిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్దకు తీసుకుని వెళ్లి వారి కుటుంబానికి అండగా ఉండాలని కోరడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి కోటి రూపాయల విరాళం, హనుమకొండ నగరంలో 500 గజాల ఇంటి స్థలం కేటాయించడం జరిగిందని తెలిపారు. దీప్తిని స్థానిక శాసన సభ్యుడిగా సత్కరించికునే బాధ్యత ఉందని, మరో రోజున మంత్రి స్థానిక నేతలతో కలిసి కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. దలను ప్రోత్సహించే విషయంలో నేను గానీ ప్రజా ప్రభుత్వం గానీ ఎప్పుడైనా ముందు ఉంటామని రాజకీయంగా పేదింటి బిడ్డని లాగొద్దని ఎమ్మెల్యే తన సందేశాన్ని ఇచ్చారు.

# పులి సరోత్తం రెడ్డిని గెలిపించాలి



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ శాసనమండలి బీజేపీ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ మంగళవారం తొర్రూరు అర్బన్ అధ్యక్షుడు పైండ్ల రాజేష్ ఆధ్వర్యంలో తొర్రూరు పట్టణంలో స్థానిక ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, ఎమ్మెల్సీ ఎన్నికల మండల కన్వీనర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ పల్లె కుమార్, జిల్లా నాయకులు వివిధ మోర్చాల బాధ్యులు గడల శేఖర్, చెన్నోజు విజయ్ కుమార్, నూకల నవీన్, కుమ్మరికుంట్ల శివ, పప్పుశెట్టి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ టీంకు జెర్సీ పంపిణీ



**వరంగల్ వాయిస్, పరకాల :** పట్టణానికి చెందిన మైనారిటీ యువకుల గ్రీన్ టైగర్స్ క్రికెట్ టీంకు జెర్సీ పంపిణీ చేశారు. మాజీ మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండి. అలీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, పరకాల మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మల్లక్కపేట మాజీ సర్పంచ్ అల్లం రఘునారాయణ, పరకాల మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి, పరకాల పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ మంద నాగారాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుడెల్లి సదన్, ఉడుత సంపత్, దాసు, డా.రోహిత్, వెంకటేష్, రాకేష్ పాల్గొన్నారు.

# శివపార్వతుల కళ్యాణానికి కదిలి రావాలి



**వరంగల్ వాయిస్, గణపురం :** మండలంలోని మేజర్ గ్రామ పంచాయతీ చెల్పూర్ శ్రీ సాంబ మూర్తి శివ దేవాలయంలో మహా శివ రాత్రి మహోత్సవాలకు ఏర్పాట్లు చేశారని ఆలయ కమిటీ చైర్మన్ రాందాస్ ప్రభాకర్, వైస్ చైర్మన్ జెట్టి కనకరాజు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెల్పూర్ తో పాటు పరిసర గ్రామ భక్తులు కూడా అధిక సంఖ్యలో పాల్గొన్ననున్నారని పేర్కొన్నారు. శివ పార్వతుల కళ్యాణం, సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా భజన, స్కూల్ విద్యార్థుల చే నృత్యం, స్పెషల్ ఇన్విటేషన్ ఆర్కేస్ట్రా ప్రోగ్రాం ఉంటుందని తెలిపారు. కాబట్టి, భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి కనులరా శివ పార్వతుల కళ్యాణాన్ని తిలకించి, తీర్థప్రాసాదాలు స్వీకరించి విజయవంతం చేయగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు హరి రఘు శర్మ, సాయి శర్మ, ధర్మ కర్తలు, రసమడుగు శాంత లక్ష్మణ్ రావు, పొనగంటి, మొగిలి, పొగాకు గోపి పాల్గొన్నారు.

# రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన కుడా చైర్మన్ ఇనగాల



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** గ్రేటర్ వరంగల్ 17వ డివిజన్ పరిధిలోని స్థంభంపల్లిలో ఇనగాల ఛారిటబుల్ ట్రస్ట్, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ వారి సహకారంతో నాయకులు ఆకుల మధు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, ఇనగాల ఛారిటబుల్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ డా.వివేకానంద రెడ్డి హాజరయ్యారు. ఈ క్యాంపును నిర్వహించిన ఆకుల మధును కుడా చైర్మన్ అభినందించారు. మీరు ఇచ్చే ప్రతి రక్తపు బొట్టు.. మరొకరి జీవితాల్లో సంతోషాన్ని నింపుతుందని తెలిపారు. రక్తదానంతో ఆపదలో ఉన్న వారికి ప్రాణ దాతలవుతామన్నారు.

# ఉద్యమ కారులకు గుర్తింపు కార్డులు జారీ చేయాలి



**వరంగల్ వాయిస్, మల్హర్ :** అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని కోరుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండల కేంద్రమైన తాడిచెర్లలో మంగళవారం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు యాదండ్ల గట్టయ్య ఆధ్వర్యంలో టీయూఎఫ్ ఫోరం నాయకులు సీఎం రేవంత్ రెడ్డికి పోస్టుకార్డులను పోస్టు చేశారు. తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర ఫోరం తలపెట్టిన పోస్టు కార్డుల ఉద్యమంలో భాగంగా నాయకులు తాడిచెర్ల పోస్టాఫీస్ నుంచి సీఎం రేవంత్ రెడ్డికి పోస్టు కార్డులు వేశారు. ఈ సందర్భంగా ఉద్యమకారుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి ముడితనపెల్లి ప్రభాకర్ మాట్లాడుతూ ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలోజు సత్యనారాయణ, జిల్లా అధికార ప్రతినిధి బోయిని రాజయ్య యాదవ్, మండల అధ్యక్షులు బూడిద సతీష్, మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ చాంద్ పాషా, నాయకులు కోండ్ర సారయ్య, బడితెల వెంకటస్వామి, కోట చంద్రమౌళి గౌడ్, అవిర్నేని పురుషోత్తం రావు, ఆకుల సదానందం, గట్టయ్య, జునగరి పద్మ, ముద్దుల విజయ, కుర్రి లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయిలో సత్తా చాటిన ఓరుగల్లు విద్యార్థులు

## జుజిట్సు ఛాంపియన్ షిప్ లో అద్భుత ప్రదర్శన




**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** హైదరాబాద్ లో 4వ రాష్ట్ర స్థాయి జుజిట్సు పోటీలు ఆదివారం జరగగా వరంగల్ జిల్లా జుజిట్సు అసోసియేషన్ ఆధ్వర్యంలో మణి మార్షల్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థులు గీతిక సాయి, హాసిని, సాన్విత కృష్ణ, తూస్టీ, శ్రీ వర్షం, నైతిక, ధ్రువ, సిద్ధార్థ, వికాస్, శ్రీ చరణ్, బంగారు, వెండి, రజిత పతకాలను సాధించినట్లు మార్షల్ ఆర్ట్స్ కోచ్ మణికంఠ గడదాసు మంగళవారం తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలలో అద్భుత ప్రదర్శన చేసిన విద్యార్థులు, కోచ్ మణికంఠ గడదాసును తెలంగాణ జుజిట్సు అసోసియేషన్ చైర్మన్, ప్రముఖ సినీ హీరో సుమన్ తల్వార్, రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ షాహిద్ ప్రత్యేకంగా అభినందించారు.

# జర్నలిస్టులపై దాడుల వ్యతిరేక కమిటీ పునరుద్ధరణకు సహకరిస్తా

## ◆ ములుగు కలెక్టర్ దివాకర



**వరంగల్ వాయిస్, ములుగు :** జర్నలిస్టులపై దాడుల వ్యతిరేక కమిటీని త్వరలో పునరుద్ధరిస్తానని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు. తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పురుషోత్తం నారగౌని ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో యూనియన్ అందజేస్తున్న ఉచిత ప్రమాద బీమా పత్రాలను ములుగు జిల్లా సభ్యులకు మంగళవారం కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ ను కలిసి జర్నలిస్టుల దాడుల కమిటీనీ పునరుద్ధరించాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విధి నిర్వహణలో భాగంగా ఎంతో మంది జర్నలిస్టులు ప్రమాదాలకు గురై ఇబ్బందులు పడుతుంటారని, ఆ సమయంలో వారికి ప్రమాద బీమా ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. జర్నలిస్టులందరికీ ప్రమాద బీమా కల్పించడం పట్ల తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ నాయకులను కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. టీఎస్ జేయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టులకు గల సమస్యలను, ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో జర్నలిస్టులకు మొదట ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ జేయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ ములుగు జిల్లా అధ్యక్షులు చల్లగురుగుల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి సంగ రంజిత్, గౌరవ అధ్యక్షులు పడమటింటి నగేష్, ఉపాధ్యక్షుడు నగపురి హరినాథ్ గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కంచర్ల రాజు, ఈసీ మెంబర్ అనిల్ కుమార్, సంపంగి సాంబరాజు, గంద్రత్ విజయకుమార్,పెండెం భిక్షపతి, చల్లూరి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఊరెళ్లే వారు జర జాగ్రత్త

## కేయూ సీఐ రవికుమార్




**వరంగల్ వాయిస్, కేయూ :** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఊరెళ్లేవారు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కేయూసీ సీఐ రవికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా సీఐ రవికుమార్ మాట్లాడుతూ ఇంట్లో విలువైన వస్తువులు, నగదును జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని సూచించారు. ఊరెళ్లే ముందు స్థానికులకు,పోలీస్ స్టేషన్ లో సమాచారం ఇవ్వాలన్నారు. కాలనీలలో గుర్తు తెలియని వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపిస్తే డయల్ 100కు సమాచారం అందించాలని సీఐ సూచించారు.

# గ్రీన్ టాక్స్ సరికాదు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** పర్యావరణానికి ఏమాత్రం హాని చేయని ఎలక్ట్రికల్ బస్సులలో ప్రయాణించే ప్రయాణికుల నుంచి "గ్రీన్ టాక్స్" పేరిట 10 నుంచి 20 రూపాయలు అదనంగా వసూలు చేయడం శోచనీయమని ప్రముఖ సామాజికవేత్త, వన సేవ సొసైటీ సభ్యుడు నిమ్మల శ్రీనివాస్ ప్రశ్నించారు. వాయు కాలుష్యం వెలువరిచే పరిశ్రమలకు అత్యధిక శక్తిని వాడుకొని పర్యావరణానికి హాని చేసే వ్యర్థాలను వదిలే కాలం చెల్లిన వాహనాలకు " గ్రీన్ టాక్స్" విధించటం చూస్తుంటామని, కానీ ఈ మధ్య వరంగల్ రీజినల్ లో ప్రవేశపెట్టిన 74 ఎలక్ట్రికల్ బస్సులలో ప్రయాణికుల నుంచి గ్రీన్ టాక్స్ పేరిట అదనంగా డబ్బులు వసూలు చేయడం సరైనది కాదన్నారు. ఉన్నతాధికారులు పునరాలోచించి ప్రజలపై భారంపడకుండా సరైన నిర్ణయం తీసుకుంటే ఈ బస్సులకు ఆదరణ పెరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# హనుమకొండ నుంచి రామప్పకు ప్రత్యేక బస్సులు




**వరంగల్ వాయిస్, వెంకటాపూర్ :** మహా శివరాత్రిని పురస్కరించుకొని భక్తుల సౌకర్యార్థం బుధవారం నుంచి రామప్పకు ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సులను నడుపనున్నట్లు హనుమకొండ డిపో మేనేజర్ జోత్స్న మంగళవారం ఒక ప్రకటన లో తెలిపారు. హనుమకొండ టూ రామప్పకు ఉదయం 6.30 గంటల నుంచి ప్రతి గంటకు ఒక బస్సు ను నడపటం జరుగుతుందని పేర్కొన్నారు. అదేవిదంగా ములుగు బస్టాండ్ టూ రామప్పకు మధ్యాహ్నం 2.30 గంటల నుంచి ప్రతి 15 నిముషాలకు ఒక బస్సును నడపటం జరుగుతుందని తెలిపారు. కాబట్టి, భక్తులు ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ కోరారు.

# వైభవంగా శివపార్వతుల కళ్యాణం



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** ఉత్తరాషాడ నక్షత్రంలో మంగళవారం ఉదయం 11:16 గంటలకు శ్రీ లక్ష్మీ నారాయణ, శ్రీ శివపార్వతుల వటవృక్ష కళ్యాణ మహోత్సవం హిందూ ముక్తిస్తల్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పద్మ బ్రాహ్మణులు గజ్జెల రాజ్ కుమార్ శాస్త్రి, కోడం ప్రవీణ, రాచర్ల రాజు ఈ మహోత్సవాన్ని వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా నిర్వహించారు. లోక కల్యాణార్థం నానావిధ ఆత్మానాం గోత్రస్య మహారుద్ర హోమం కూడా హిందూ ముక్తిస్థల్ లో వైభవంగా జరిగింది. కమిటీ అధ్యక్షుడు బూర రాంచందర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం భక్తుల సహకారంతో వటవృక్షం కళ్యాణాన్ని నిర్వహిస్తున్నామని, అలాగే స్థానిక నాయకులు, దాతల సహకారంతో హిందూ ముక్తి స్థలాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ మహోత్సవ కార్యక్రమంలో కార్పొరేటర్ గుండేటి నరేంద్రకుమార్, సముద్రాల పరమేశ్వర్, ఉపాధ్యక్షులు పడాల నరసింగరావు, శీలం బాబురావు, గోషికొండ సుధాకర్, ఇప్ప ఆదినారాయణ, నలువల మురళీ, ప్రధాన కార్యదర్శి గోరంట్ల రాజు, వర్కింగ్ కార్యదర్శి వంగర భాస్కర్, సహాయ కార్యదర్శులు గుములపురం ఉప్పలయ్య, గాదె ప్రభాకర్, కోశాధికారి ఉప్పుల రమేష్, సహాయ కోశాధికారి అంబటి అశోక్ కుమార్, సుంకనపెల్లి శ్రీనివాస్, ప్రతాపని సుధాకర్, టీ.వి. అశోక్ కుమార్, పెరుమాండ్ల సురేష్, భాకం హరిశంకర్, వంగరి సూర్యనారాయణ, బింగి మహేష్, పరమేశ్, మధు, శ్రీనివాస్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# హాల్ టికెట్స్ ఇవ్వని కాలేజీల గుర్తింపును రద్దు చేయాలి




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులకు విరుద్ధంగా, రకరకాల ఫీజుల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల వద్ద నుంచి అక్రమంగా లక్షలాది రూపాయల ఫీజుల వసూళ్లకు పాల్పడుతూ, పూర్తిస్థాయి ఫీజు చెల్లించట్లేదనే నెపంతో ఇంటర్ విద్యార్థులకు హాల్ టికెట్స్ ఇవ్వకుండా విద్యార్థులను ఆర్థికంగా, మానసికంగా వేధిస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల గుర్తింపును వెంటనే రద్దు చేయాలని పీడీఎస్ యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పీడీఎస్ యూ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా "అధిక ఫీజులు, ముందస్తు అడ్మిషన్లకు పాల్పడుతున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని" డిమాండ్ చేస్తూ హనుమకొండలోని అశోక సెంటర్ లో గల జిల్లా ఇంటర్ విద్య శాఖ అధికారి(డీఐఈఓ) ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి, డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ప్రతినిధి బృందంగా డీఐఈఓ ఏ.గోపాల్ కు అందజేశారు. ఈ సందర్భంగా బి.నరసింహారావు మాట్లాడుతూ రాష్ట్రంలో శ్రీ చైతన్య ,నారాయణ లాంటి కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ ఇంటర్ విద్యను పూర్తిగా వ్యాపారమయంగా మార్చి వేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిర్ణయించిన ఫీజుల కంటే 100 రేట్లు అధికంగా ఫీజులు వసూలు చేస్తూ, విద్యార్థులను ఆర్థికంగా, మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నాయని తెలిపారు. ఒక కాలేజీ పేరుమీద పర్మిషన్ తీసుకొని, ఎలాంటి పర్మిషన్ లేకుండానే అనేక బ్రాంచీలు ,సెక్షన్లు ఏర్పాటు చేసుకొని విద్యార్థులను దోచుకుంటున్నా అరికట్టడంలో సంబంధిత ఇంటర్ విద్య శాఖ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అధిక ఫీజులు,ముందస్తు అడ్మిషన్లకు పాల్పడుతున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల పై చర్యలు తీసుకోవాలని, ఇంటర్ విద్యార్థులకు హాల్ టికెట్స్ ఇవ్వని కాలేజీల గుర్తింపులను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకపోతే పీడీఎస్ యూ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్ యూ జిల్లా నాయకులు వినయ్, వంశీ, అజహార్, రాకేష్, కార్తీక్, రవి,అఖిల్, మణిదీప్, కళ్యాణ్, పృధ్వి, వీరేష్, సిద్ధు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు పటిష్ట బందోబస్తు

- విధుల నిర్వహణలో 200 మంది పోలీసులు
- జిల్లాలో 144 సెక్షన్ అమలు
- ములుగు జిల్లా ఎస్పీ శభరీష్



**వరంగల్ వాయిస్, ములుగు :** ఈ నెల 27 వ తేదీన జరుగనున్న నల్గొండ- ఖమ్మం-వరంగల్ ఉమ్మడి జిల్లా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి జిల్లాలో అన్ని మండల కేంద్రాల్లో మొత్తం 09 పోలింగ్ కేంద్రాల్లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ జరుగుతుందని, దీనికి సంబంధించి 200 మంది పోలీసు సిబ్బంది విధులు నిర్వర్తించనున్నారని ములుగు జిల్లా ఎస్పీ డా.శబరీష్ అన్నారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆయుధ పహారాలో పోలింగ్ సామాగ్రిని తరలించడం జరుగుతుందని అన్నారు. 6 రూట్స్ లలో సిబ్బంది అప్రమత్తంగా ఉంటారని, 4 స్ట్రైకింగ్ ఫోర్స్ టీమ్స్, 2 స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ టీమ్స్ ఏర్పాటు చేశామని తెలిపారు. పోలింగ్ బూత్ ల వద్ద స్టాటిస్టికల్ సిబ్బంది సైతం ఉంటారని అన్నారు. పోలింగ్ కేంద్రం వద్ద సీసీ కెమెరాలతో పర్యవేక్షణ ఉంటుందని పేర్కొన్నారు. పౌరులు, ఓటర్లు నియమ నిబంధనలు పాటించాలని ఎస్పీ కోరారు. ఓటు వేసేందుకు ఓటరు గుర్తింపు కార్డు వెంట తెచ్చుకోవాలని, క్యూ లైనులో నిల్చొని ఓటు వెయ్యాలని సూచించారు. ఎన్నికల సిబ్బందికి ప్రతిఒక్కరూ సహకరించాలని, ఎవరూ తగాదాలు పెట్టుకోవద్దు, బయట ప్రచారం చేయవద్దని అన్నారు. సెల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ పరికరాలు పోలింగ్ బూత్ లోకి అనుమతి లేదన్నారు. జిల్లాలో 163 BNSS సెక్షన్ (144సెక్షన్) అమలులో ఉన్నదని, పోలింగ్ బూత్ వద్ద 100 మీటర్ల, 200 మీటర్ల పరిధిలో ఎన్నికల నియమావళి ప్రకారం ఆంక్షలు ఉంటాయని తెలిపారు .ప్రతిఒక్కరూ బాధ్యతగా ఓటు వేయాలని ఎస్పీ కోరారు.

# కరెంటు కోతలు.. రైతన్నల వెతలు

- అడుగంటుతున్న భూగర్భ జలాలు
- పంట చేతికొచ్చే సమయంలో కరెంట్ కోత
- రైతులతో విద్యుత్ అధికారుల చెలగాటం



**వరంగల్ వాయిస్, మొగుళ్లపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని విద్యుత్ అధికారులు రైతులతో చెలగాటం ఆడుతున్నారని సర్పంచుల ఫోరం మొగుళ్ళపల్లి మండల మాజీ అధ్యక్షుడు చదువు అన్నారెడ్డి విద్యుత్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అసలే వేసవి సమీపించి భూగర్భ జలాలు అడుగంటకుపోతున్న తరుణంలో, కరెంటు కోతలతో రైతన్నలు ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నాడు బీఆర్ఎస్ పాలనలో..కేసీఆర్ నాయకత్వంలో రైతులకు సాగునీరు, తాగునీరు, నిరంతర విద్యుత్ నందించి..వేసవిలో రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా పరిపాలన కొనసాగిస్తే.. నేడు కాంగ్రెస్ పాలన మొత్తం రైతాంగానికి వ్యతిరేకంగా ఉందని మండిపడ్డారు. నాడు మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ పథకాలతో రాష్ట్రంలో గల గ్రామాల్లోని వాగులు, వంకలు, చెరువులు , కుంటలలో నీటిని నింపి రైతాంగానికి, ప్రజలకు సాగునీరు, తాగునీటినందిస్తే.. నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో..రాష్ట్రంలో కరువు ఛాయలు అలముకున్నాయని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వ యంత్రాంగం స్పందించి రైతులకు నిరంతర విద్యుత్ సరఫరానందించి..పంటలు ఎండిపోకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఉందని అన్నారెడ్డి గుర్తు చేశారు.

# దైవ చింతనతో మానసిక ప్రశాంతత

## హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి



**వరంగల్ వాయిస్, తొర్రూరు:** రాయపర్తి మండలం గణేష్ కుంటా తండాలో గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు దుర్గమ్మ తల్లి పండుగలో పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. గణేష్ కుంటా తండా గ్రామంలో దుర్గమ్మ తల్లి పండుగ భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడింది. ఈ పవిత్ర సందర్భంలో పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. భక్తులతో కలిసి వారు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక అభిషేకం, అర్చనలు చేసి, గ్రామ ప్రజలతో కలిసి పండుగలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంచార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ దుర్గమ్మ తల్లి అనుగ్రహం మన అందరికీ లభించాలని ఆకాంక్షించారు. ఇలాంటి ఆధ్యాత్మిక వేడుకలు మన సంస్కృతి సంప్రదాయాలను మరింత గొప్పగా నిలబెడతాయన్నారు. గ్రామ అభివృద్ధికి తనవంతు సహాయం చేస్తామని హామీ ఇచ్చారు. వారు అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. ఈ వేడుకలో పార్టీ శ్రేణులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హామ్యా నాయక్, మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు బిల్ల సుధీర్ రెడ్డి, ఆకుల సురేందర్ రావు, వల్లపు కుమార్, ముద్రబొయిన వెంకన్న, వెంకన్న, మునవత్ రవి తదితరులు పాల్గొన్నారు.

# ఇలాంటి అవకాశాలు ఒక్కసారే వస్తాయి : తమన్నా



మిల్కీ బ్యూటీ తమన్నా ఒకానొక సమయంలో టాలీవుడ్‌ను ఏలింది. వరుసగా సినిమాలు చేసి మంచి క్రేజ్ తెచ్చుకుంది ఈ అమ్మడు. తెలుగులో దాదాపు స్టార్ హీరోలందరి సరసన సినిమాలు చేసింది. శ్రీ సినిమాతో టాలీవుడ్ లోకి అడుగుపెట్టిన ఈ చిన్నది.. హ్యాపీడేస్ సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఈ సినిమా తర్వాత తెలుగులో బిజీగా మారిపోయింది. తమన్నా ప్రస్తుతం తెలుగులో సినిమాలు తగ్గించింది. హిందీ మీద ఎక్కువ ఫోకస్ పెట్టింది ఈ చిన్నది. తెలుగులో చివరిగా చిరంజీవి హీరోగా నటించిన భోళాశంకర్ సినిమాలో చేసింది. ఈ సినిమా డిజాస్టర్ గా నిలిచింది. ఇదిలా ఉంటే తమన్నా త్వరలోనే పెళ్లి పీటలెక్కనుందని వార్తలు వినిపిస్తున్నాయి. బాలీవుడ్ నటుడు విజయ్ వర్మతో రిలేషన్ లో ఉంది ఈ బ్యూటీ. ఇటీవల స్పెషల్ సాంగ్స్ లోనూ నటిస్తూ ఆకట్టుకుంటుందో. రీసెంట్ గా విడుదలైన 'స్త్రీ 2' చిత్రంలో తమన్నా స్పెషల్ సాంగ్ సెన్సేషన్ క్రియేట్ చేసింది. ఓ వైపు సినిమాలు ,ఆరో వైపు స్పెషల్ సాంగ్స్ చేస్తూ ఆకట్టుకుంటుంది ఈ అమ్మడు. ప్రస్తుతం తెలుగులో ఓదెల అనే సినిమా చేస్తుంది. తాజాగా తమన్నా చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. జీవితంలో ఒక్కసారే ఇలాంటి సినిమాల్లో నటించే అవకాశం వస్తుంది. కాశీలో ఈ చిత్రం ప్రారంభించిన నాటి నుంచి ఇందులో మ్యాజిక్ ఉందనే భావన కలిగింది. మేము ఏదైతే మ్యాజిక్ ఫీలయ్యామో ఆడియన్స్ కూడా అదే ఫీలవుతారని ఆశిస్తున్నా అని తమన్నా తెలిపింది.


## వారే నా బెస్ట్ సమంత

ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో బెస్ట్ హీరోయిన్ ఎవరో సమంత తెలిపారు. పార్వతీ తిరువోతు (ఉల్లొళుక్కు), సాయి పల్లవి (అమరన్), నజ్రియా (సూక్ష్మదర్శిని), అలియా భట్ (జిగ్రా), అనన్య పాండే (సీటీఆర్ఎల్), దివ్య ప్రభ (ఆల్ వి ఇమాజిన్ యాజ్ లైట్). వీరంతా రాక్‌స్టార్స్. ఇంకెవరినైనా మర్చిపోయి ఉంటే మరో వీడియో చేసి చెబుతా అని సరదాగా సంభాషించారు. ''నెగెటివ్ ఆలోచనలను అధిగమించడానికి ప్రత్యేకంగా చేసేదేమీ లేదని, రెగ్యులర్‌గా చేసే మెడిటేషన్ తదితర వాటి వల్ల నెగెటివిటీ దూరం అవుతుందనుకుంటున్నా'' అని తెలిపారు. ఇటీవల కొన్ని రోజులు ఫోన్‌కు దూరంగా ఉన్నా. మొబైల్ లేకపోవడంతో మరో ప్రపంచంలో ఉన్నట్టు అనిపించింది. దానికి ఎంతగా అడిక్ట్ అయ్యామో అర్థమైంది'' అని సమంత అన్నారు. ప్రస్తుతం సమంత 'రక్త్ బ్రహ్మాండ్: ది బ్లడీ కింగ్‌డమ్'లో నటిస్తున్నారు. 'తుంబాడ్' ఫేమ్ రాహి అనిల్ బార్వే దర్శకత్వం వహిస్తున్నారు. తన నిర్మాణ సంస్థ ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్‌లో 'మా ఇంటి బంగారం' చిత్రాన్ని గత సంవత్సరం ప్రకటించారు. ఇప్పటిదాకా దానిపై మరో అప్‌డేట్ రాలేదు.

## మణిరత్నం సినిమాలో ఛాన్స్ కొట్టేసిన నవీన్ పోలిశెట్టి

టాలీవుడ్ యువ కథానాయకుడు నవీన్ పోలిశెట్టి బంపరాఫర్ కొట్టినట్లు తెలుస్తుంది. తాజాగా ఆయన దిగ్గజ దర్శకుడు మణిరత్నంతో సినిమా చేయబోతున్నట్లు సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ, జాతి రత్నలు, మిస్ శెట్టి, మిస్టర్ పోలిశెట్టి సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు నవీన్. సినిమా సినిమాకు గ్యాప్ తీసుకునే నవీన్ ఇటీవల యాక్సిడెంట్ కావడంతో చేయికి గాయం అయ్యింది. దీంతో ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నాడు. అయితే నవీన్ ప్రస్తుతం చేస్తున్న చిత్రం అనగనగా ఒకరాజు. మీనాక్షి చౌదరీ ఈ సినిమాలో కథనాయికగా నటిస్తుంది. ఈ సినిమా అనంతరం నవీన్ మణిరత్నం సినిమాలో చేయబోతున్నట్లు తెలుస్తుంది. లవ్ బ్యాక్‌డ్రాప్‌లో రాబోతున్న ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి త్వరలోనే అన్ని వివరాలు వెల్లడిరచనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. మణిరత్నం విషయానికి వస్తే.. ప్రస్తుతం థగ్ లైఫ్ అనే సినిమను తెరకెక్కిస్తున్నాడు. కమల్ హాసన్, శింబు ప్రధాన పాత్రల్లో వస్తున్న ఈ చిత్రం ఈ సమ్మర్ కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది.






## హరిహర వీరమల్లు నుంచి కొల్లగొట్టినాదిరో...

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'హరిహర వీరమల్లు' నుండి సెకండ్ సింగిల్ 'కొల్లగొట్టినాదిరో' సాంగ్ ప్రోమోను విడుదల చేశారు. కథానాయకుడు పవన్ కళ్యాణ్ తో పాటు కథానాయిక నిధి అగర్వాల్ పై ఈ పాటను నైట్ ఎఫెక్ట్స్ లో చిత్రీకరించారు. విశేషం ఏమంటే... ఇందులో అనసూయ భరద్వాజ్‌తో పాటు పూజిత పొన్నాడ కూడా స్పెషల్ అప్పీయరెన్స్ ఇచ్చింది. 'కోర కోర మీసాలతో, కొదమ కొదమ అడుగులతో... కొంటెకొంటె చణుకులతో, కొలిమి లాంటి మగటిమితో... సరసర వచ్చినాడు చిచ్చర పిడుగంటి వాడు' అంటూ సాగే ఈ పాటను చంద్రబోస్ రాశారు. దీనిని ఎం.ఎం. కీరవాణి స్వరపర్చగా, దీనిని మంగ్లీ , రాహుల్ సిప్లిగంజ్, రమ్య బెహరా, యామిని ఘంటసాల గానం చేశారు.ఎ.ఎం. రత్నం సమర్పణలో ఆయన సోదరుడు దయాకరరావు 'హరిహర వీరమల్లు' సినిమాను నిర్మిస్తున్నారు. రెండు భాగాలుగా ఇది విడుదల కాబోతోంది. తొలి భాగాన్ని మార్చి 28న విడుదల చేయబోతున్నారు. ఈ సినిమాకు క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించారు.

## ఓటీటీలోకి ఎమర్జెన్సీ




కంగనా రనౌత్ స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'ఎమర్జెన్సీ'. పలుమార్లు వాయిదా పడుతూ వచ్చి చివరకు జనవరి 17న థియేటర్లలో విడుదలై బాక్సాఫీస్ వద్ద మిశ్రమ స్పందనలకే పరిమితమైంది. త్వరలో ఇది ఓటీటీ వేదికగా ప్రేక్షకులకు అందుబాటులో ఉండనుందని కంగన తాజాగా ప్రకటించారు. నెట్‌ఫ్లిక్స్ వేదికగా మార్చి 17 నుంచి ఇది స్ట్రీమింగ్ కానుందని తెలిపారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ రాజకీయ జీవితాన్ని ఆధారంగా చేసుకొని 'ఎమర్జెన్సీ' చిత్రాన్ని రూపొందించారు. అత్యవసర పరిస్థితి ప్రకటించిన సందర్భాన్ని ఆధారంగా చేసుకొని దీనిని సిద్ధం చేశారు. ఇందిరాగాంధీగా కంగనా నటించగా.. జయప్రకాశ్ నారాయణ్ పాత్రలో అనుపమ్ ఖేర్, అటల్ బిహారీ వాజ్‌పేయిగా శ్రేయాస్ తల్పడే నటించారు. ఎన్నో అంచనాల మధ్య విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయింది. రూ.60 కోట్లతో దీనిని రూపొందించగా.. రూ.21 కోట్లు మాత్రమే ఈ సినిమా రాబట్టినట్లు అంచనా.



WARANGALVOICE
www.epaper.warangalvoice.net
www.warangalvoice.net

వరంగల్ వాయిస్ Evening Daily

GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet

మంగళవారం, ఫిబ్రవరి 25, 2025

# కమ్యూనిస్టులుంటేనే ప్రజలకు రక్షణ

- భూపోరాటాలతోనే పేదలకు భూములు
- సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ
- వరంగల్ లో ఘనంగా శత వార్షికోత్సవం




**వరంగల్ వాయిస్, వరంగల్ :** కమ్యూనిస్టులు బలంగా ఉంటేనే సమాజంలో ప్రజలకు రక్షణ ఉంటుందని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ అన్నారు. మంగళవారం వరంగల్ పోచమ్మ మైదాన్ లోని అభ్నూస్ ఫంక్షన్ హాల్లో సీపీఐ శత వార్షికోత్సవాల సభ జిల్లా కార్యదర్శి మేకల రవి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నారాయణ మాట్లాడుతూ దేశంలో సీపీఐ ఆవిర్భవించి వందేళ్లు పూర్తి కావస్తుందన్నారు. జాతీయ స్థాయిలో భూ సంస్కరణల అమలుకు సీపీఐ కారణమైందన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడింది సీపీఐ అని గుర్తు చేశారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం నిర్వహించి లక్షలాది ఎకరాల భూమిని నిరుపేదలకు పంచిందన్నారు. దేశంలో సీపీఐ, ఆర్ఎస్ఎస్ ఒక్కసారే పుట్టినా ఆర్ఎస్ఎస్ మతం పేరుతో విభజన రాజకీయాలు నెరిపిందని, సీపీఐ గౌరవ ప్రథమైన రాజకీయాలు చేసిందని అన్నారు. రాజకీయాల్లో వ్యాపారులు, కార్పొరేట్ శక్తులు చేరి కలుషితం చేశారన్నారు. కాని కమ్యూనిస్టుల రాజకీయాలు పవిత్రమైనవని, అధికారం ఉన్నా, లేకపోయినా ప్రజల పక్షాన నిలబడుతారని అన్నారు. దేశంలో నక్సలైట్లను లేకుండా చేస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా చెప్పడం వీధి రౌడీ వ్యాఖ్యలను తలపిస్తోందని ఎద్దేవా చేశారు. అటవీ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకే అమిత్ షా ఆ వ్యాఖ్యలు చేశారని విమర్శించారు. భూమి కోసం పోరాడే కమ్యూనిస్టుల నైనా, నక్సలైట్లను అయినా లేకుండా చేయడం ఎవరి తరం కాదన్నారు. నక్సలైట్లతో సహా కమ్యూనిస్టుల పునరేకీకరణ కోసం తాము కృషి చేస్తున్నామన్నారు. నక్సలైట్లు జనజీవన స్రవంతిలోకి వచ్చి తమతో కలిసి పోరాటాలు చేయాలన్నారు. ఏడు జన్మలు ఎత్తినా మోడీ, అమిత్ షా పేదల ఉద్యమాలను అణిచివేయలేరని, కమ్యూనిస్టులను ఏమీ చేయలేరని అన్నారు. ప్రపంచంలోనే కమ్యూనిస్టులు లేని దేశం ఉండదని, ఇది నగ్న సత్యమని గుర్తించాలన్నారు.

**రాజకీయాలు కలుషితం..**

ప్రస్తుతం రాజకీయాలు కలుషితం అయ్యాయని, అన్ని పార్టీలు అవినీతి, కుంబకోణాలలో మునిగిపోతున్నాయని సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల ఢిల్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ నాయకులు ఇచ్చిన లిక్కర్ డబ్బులతో ఆప్ ఓటమి చవిచూడాల్సి వచ్చిందన్నారు. ఈ సభలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలో సీపీఐ అనేక పోరాటాలు నిర్వహించిందని, భూ పోరాటాల ద్వారా వేలాది మంది ప్రజలకు నీడ కల్పించిన ఘనత సీపీఐదేనని అన్నారు. సమసమాజం రావాలంటే, దోపిడీ పోవాలంటే ఎర్రజెండా పోరాటాలతోనే సాధ్యం అని ప్రకటించారు. ఈ సభలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.విజయ సారథి, కర్రె భిక్షపతి, సీనియర్ నాయకులు తాటిపాముల వెంకట్రాములు, రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్, జిల్లా సహాయ కార్యదర్శులు ఎస్కే బాష్ మియా, పనాస ప్రసాద్, నాయకులు బుస్సా రవీందర్, గన్నారపు రమేష్, అక్కపెల్లి రమేష్, దండు లక్ష్మణ్, సయ్యద్ వలీ ఉల్లా ఖాద్రి, సంగి ఎలేందర్, కేతరాజు ఉప్పలయ్య, టి.రహేలా, కందిక చెన్నకేశవులు, ఎం.గోవర్ధన్, ఆరెల్లి రవి, రమేష్, ల్యాదెళ్ల శరత్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు వరంగల్ ఎంజీఎం సెంటర్ నుంచి అభ్నూస్ ఫంక్షన్ హాల్ వరకు సీపీఐ కార్యకర్తలు, నాయకులు భారీ ప్రదర్శన నిర్వహించారు.

# వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చూడాలి

- వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద
- నీటి సరఫరాపై క్షేత్ర స్థాయి పరిశీలన



**వరంగల్ వాయిస్, వరంగల్ :** వేసవిలో నీటి ఎద్దడి లేకుండా తాగు నీటి సరఫరా జరగాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. వరంగల్ పరిధిలోని 34 వ డివిజన్ శివనగర్ లో మంగళవారం బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ సంధ్య రాణితో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. చివరి ఇంటి వరకు నీటి సరఫరా జరుగుతున్న తీరును కలెక్టర్ స్థానికులను అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. స్ట్రాం వాటర్ డ్రైన్ నిర్మాణ పనుల కారణంగా చివరి పాయింట్ వరకు నీటి సరఫరాలో కొంత అంతరాయం జరిగినప్పటికీ స్థానికుల అవసరాల మేరకు బల్దియా నుంచి ట్యాంకర్ ల ద్వారా నీటిని సరఫరా చేయడం అభినందనీయమన్నారు. అంతకు ముందు దేశాయిపేటలోని ప్రతాపరుద్ర ఫిల్టర్ బెడ్ ను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి నీటి సరఫరా జరుగుతున్న తీరుతో పాటు ధర్మసాగర్ నుంచి ఫిల్టర్ బెడ్ కు ఎంత రా వాటర్ చేరుతుంది అంటూ వాకబు చేశారు. నీటి శుద్ధీకరణకు ఎంత నిష్పత్తిలో రసాయనాలు కలుపుతారు తదితర విషయాల్ని అధికారులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బల్దియా ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, సీఎంహెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, ఈఈ శ్రీనివాస్, డీఈ రాజ్ కుమార్, శానిటరీ సూపర్ వైజర్ భాస్కర్, ఏఈలు హరి కుమార్, మొజామిల్ తదితరులు పాల్గొన్నారు.

**కలెక్టరేట్ లో లేఆవుట్ కమిటీ సమావేశం..**

వరంగల్ జిల్లాలో లేఅవుట్ అనుమతుల కోసం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధ్యక్షతన లేఆవుట్ కమిటీ సమావేశం మంగళవారం జిల్లా కలెక్టరేట్ లో జరిగింది. ఈ సమావేశంలో వరంగల్ జిల్లా జీడబ్ల్యూ ఎంసీ పరిధిలో ఒకటి, నర్సంపేట మునిసిపల్ పరిధిలో రెండు లే అవుట్ అనుమతుల కోసం ప్రతిపాదనలు రాగా వాటిని కమిటీ నిబంధనల మేరకు పరిశీలించి, సమావేశంలో చర్చించి అనుమతి మంజూరు చేసింది. ఈ సమావేశంలో జీడబ్ల్యూ ఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్వినీ తానాజీ వాఖేడే, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, డీటీసీపీ జ్యోతి, జీడబ్ల్యూఎంసీ ఆదనవు కమిషనర్ జోనా, సిటీ ప్లానర్ రవీందర్, జిల్లా రోడ్ల భవనాల అధికారి, డీటీసీపీ, ఇరిగేషన్ శాఖ, ల్యాండ్స్ సర్వే విభాగం అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**బర్డ్ ఫ్లూపై సమీక్ష..**

మంగళవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో సంబంధిత అధికారులతో జరిగిన సమావేశంలో జీడబ్ల్యూఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడే, డీఎఫ్ఓ అనుజ్ అగర్వాల్, అదనపు కలెక్టర్ సంధ్యారాణిలతో కలసి జిల్లాలో బర్డ్ ఫ్లూ వ్యాధిపై వస్తున్న అపోహలు, చేపట్టాల్సిన ముందస్తు చర్యలపై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సమీక్షించారు.

# నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు..

**హనుమకొండ ట్రాఫిక్ సీఐ సీతారెడ్డి**



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ట్రైసిటీ పరిధిలో బుధవారం ఉదయం 3 గంటల నుంచి గురువారం మధ్యాహ్నం 12 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు విధించినట్లు హనుమకొండ ట్రాఫిక్ సీఐ సీతారెడ్డి ప్రకటించారు. ఇందులో భాగంగా ములుగు రోడ్డు నుంచి వేయిస్తంభాల గుడి వైపు వచ్చే సాధారణ వాహనాలు టూవీలర్స్, ఆటోలు, కార్లను అలంకార్ సెంటర్, కాపువాడ, బాలాంజనేయ స్వామి దేవాలయం మీదుగా ప్రయాణించాల్సి ఉంటుందన్నారు. ఈ ప్రాంతంలో రోడ్డుకు ఇరువైపులా ఎటువంటి వాహనాలు పార్కింగ్ చేయరాదని, ఇతర తోపుడు బండ్లకు అనుమతి లేదని పేర్కొన్నారు. అలాగే బాలాంజనేయ స్వామి దేవాలయం నుంచి కాపువాడ వైపు ఎటువంటి వాహనాలు అనుమతించరు. హనుమకొండ చౌరస్తా నుంచి వేయిస్తంభాల గుడి వైపు ప్రయాణించే వాహనదారులు అమృత జంక్షన్ నుంచి యాదవనగర్ మీదుగా వెళ్లాల్సి ఉంటుంది. అంతే కాకుండా వేయిస్తంభాల ఆలయ పరిసరాలు, మెయిన్ రోడ్డులో ఎలాంటి పార్కింగ్ స్థలాలు లేనందున ఆలయానికి వచ్చే భక్తులు ప్రత్యాహ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని హనుమకొండ ట్రాఫిక్ సీఐ సీతారెడ్డి తెలిపారు.

# కాంగ్రెస్ ను విమర్శించే హక్కు బీజేపీకి లేదు

- ఎమ్మెల్యే అడ్లూరి లక్షణ్ కుమార్, ధర్మపురి ఎన్నికల ఇంచార్జి బండి సుధాకర్ గౌడ్

**వరంగల్ వాయిస్, ధర్మారం :** ప్రజా పాలనతో దూసుకుపోతున్న కాంగ్రెస్ పార్టీని విమర్శించే హక్కు బీజేపీకి లేదని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలో అధికారంలో ఉండి తెలంగాణలో చేసిన అభివృద్ధి ఏమిటో బీజేపీ నేతలు చెప్పాలని డిమాండ్ చేశారు. ధర్మపురి ఇంచార్జి టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ.. ఏ ప్రభుత్వం చెయ్యలేని విధంగా రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన 14 నెలలలోనే 56 వేల ఉద్యోగాలు కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది అన్నారు. పట్టభద్రులు ఆలోచించి ప్రజలకోసం పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యం ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# సరోత్తం రెడ్డిని గెలిపించండి

- బీజేపీకి పెరుగుతున్న ఆదరణ
- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్–నల్గొండ–ఖమ్మం టీచర్స్ ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థిగా బరిలో నిలిచిన పులి సరోత్తం రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి కోరారు. బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ అధ్యక్షతన హంటర్ రోడ్ లోని సత్యం కన్వెన్షన్ హాల్ లో మంగళవారం పోలింగ్ ఏజెంట్ల కార్యశాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, వరంగల్ జిల్లా ఇంచార్జి తుళ్ల వీరేందర్ గౌడ్ హాజరయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రేమేందర్ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ బలపరిచిన అభ్యర్థి పులి సరోత్తం రెడ్డికి మొదటి ప్రాధాన్యం ఓటు వేసి గెలిపించాలని కోరారు. బీజేపీకి ప్రజల్లో ఆదరణ పెరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయ్ చందర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇంచార్జిలు కపిలవాయి రవీందర్, మల్లాడి తిరుపతిరెడ్డి, జిల్లా ఎన్నికల కన్వీనర్ బైరీ మురళి కృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, పోలింగ్ ఏజెంట్లు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE. EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com